క్లుప్తంగా

డ్రెయినేజీ పూడికతీత పనుల పరిశీలన



పూడికతీత పనులు పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : పట్టణంలోని 36వ వార్డులోని డ్రెయినేజీల్లో పూడికతీత పనులను గురువారం మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు. వార్డు ప్రజలు సమస్యను చైర్మన్‌కు తెలపడంతో సిబ్బందితో వెళ్లి పూడిక తీయించారు. ఆయన వెంట ఇబ్రహీం, అలకుంట్ల రాజేశ్వరిమోహన్‌బాబు తదితరులు ఉన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న సతీష్

నల్లగొండ టూటౌన్ : బీజేవైఎం ఆధ్వర్యంలో ఈనెల 20న నిర్వహించే నిరుద్యోగ మహాధర్నాకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు కంబాలపల్లి సతీష్ తెలిపారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన వెంట కిరణ్‌కుమార్, దుబ్బాక సాయి, నరేష్, నడింపల్లి శ్రవణ్, సట్టు సాయి ఉన్నారు.

21న కాళికామాతా బోనాలు

నకిరేకల్ : పట్టణంలోని సంతోషనగర్‌లో గల శ్రీకాళికామాతా అమ్మవారి బోనాలు పండగ ఈనెల 21న నిర్వహించనున్న నేపథ్యంలో గురువారం పట్టణంలో ప్రచార రథాన్ని ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు బ్రహ్మదేవర రవిశంకర్ ప్రారంభించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కందాల లక్ష్మీనారాయణరెడ్డి, గర్రె మురళీమోహన్, దికొండ ప్రకాష్, కొండేటి శ్రీను, ప్రవీణ్, కొమురయ్య పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని పూజలు



కప్పకాముడు ఆడుతున్న మహిళలు

మునుగోడు : వరుణ దేవుడు తమపై కరుణ చూపి వర్షం కురిపించాలని గురువారం మండల కేంద్రంలో పలువురు మహిళలు కప్ప కాముడు ఆడి పూజలు చేశారు. రోకలిబండకు కప్పను కట్టుకొని కుంకుమ్మ, పసుపుతో అలంకరించి ఇంటింటికి తిరుగుతూ మహిళలు బిందెలతో కప్పపై నీళ్లు పోస్తూ పాటలు పాడి వరుణ దేవుడిని వేడుకున్నారు.

తైక్వాండో పోటీల్లో విద్యార్థి ప్రతిభ



వేణును అభినందిస్తున్న ప్రిన్సిపల్ మమత

నకిరేకల్ : పట్టణంలోని జాయ్ కళాశాలకు చెందిన ఎలక్ట్రికల్ టెక్నిషియన్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న పతంగి వేణు తైక్వాండో కరాటే పోటీల్లో జాతీయ స్థాయిలో 3వ స్థానంలో నిలిచినట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ కె.మమత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తమిళనాడు రాష్ట్రంలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో వేణు ప్రతిభ చూపినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థినిని అధ్యాపక బృందం, యాజమాన్యం అభినందించారు.

ఆర్థికసాయం అందజేత

నార్కట్‌పల్లి : మండలంలోని మాండ్ర గ్రామానికి చెందిన పంగ రాజు ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. ఈ సందర్భంగా మృతుడి బాల్య స్నేహితులు గురువారం కుటుంబానికి రూ.90వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో స్నేహితులు అల్దాస్ మహేష్, దొండ మశ్చగిరి, మల్లెబోయిన మల్లేష్, మేడి సురేష్, మహేష్, జాని, లక్ష్మణ్, రాము ఉన్నారు.

రేషన్‌కార్డులు అందించాలి

చిట్యాల : అర్హులకు నూతన రేషన్‌కార్డులను అందించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎల్.శ్రవణ్‌కుమార్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో నిర్వహించిన పార్టీ పట్టణ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రెండు దశాబ్దాలుగా ప్రభుత్వాలు నూతన రేషన్‌కార్డులు అందించకపోవడంతో ఎంతో మంది పేదలు ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలను పొందలేకపోతున్నారని అన్నారు. పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్‌లను పేదలకు పంపిణీ చేయాలన్నారు. అక్రమణకు గురవుతున్న పోతరాజు కుంటను పరిరక్షించాలని కోరారు. సమావేశంలో మండల కార్యదర్శి ఎండీ.అక్బర్, పట్టణ కార్యదర్శి ఎస్‌కే.షరీఫ్, నాయకులు లింగయ్య, అంజయ్య, సత్తయ్య, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి

• ఎమ్మెల్యే వేముల వీరేశం



చిట్యాల : ఉరుమడ్ల రైతువేదికలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం



నకిరేకల్ : చందుపట్లలో సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

చిట్యాల : రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, రైతులకు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చుతుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో గల రైతువేదికలో సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రైతుల రుణాలను మాఫీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అంతకుముందు గ్రామంలో ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్‌చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డి, చిట్యాల ఎంపీడీఓ జయలక్ష్మి, నకిరేకల్ ఏడీఏ రామారావునాయక్, ఏఓ గిరిబాబు, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘూమారెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్‌లు పిశాటి భీష్మారెడ్డి, నర్రా మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు వడ్డెపల్లి లక్ష్మయ్య, ఎద్దులపురి కృష్ణ, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, మాజీ సర్పంచ్‌లు అంతటి వెంకటేష్‌గౌడ్, జనగాం రవీందర్‌గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నార్కట్‌పల్లి : రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసినందుకు గాను గురువారం మండల కేంద్రంలో రైతువేదికలో ఏర్పాటు చేసిన సీఎం వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఊషయ్య, దూదిమెట్ల సత్తయ్య, బండా సాగర్‌రెడ్డి, జేరిపోతుల భరత్, సట్టు సత్తయ్య, పాశం శ్రీనివాస్‌రెడ్డి, సైదులు, దూదిమెట్ల స్రవంతి, బింగి కొండయ్య, మల్లేశం, అచ్చాలు, ఉదయ్, ఏఓ గిరిప్రసాద్, లియాఖత్‌అలీ ఉన్నారు.

నకిరేకల్ : రైతులకు రూ.లక్ష రుణమాఫీ చేయడాన్ని హర్షిస్తూ గురువారం పట్టణంలో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి అంజన్‌యాదవ్, నాయకులు కొణతం శౌర్య, పాలడుగు సందీప్, జాని, వంశీ పాల్గొన్నారు.

చందుపట్లలో..

మండలంలోని చందుపట్లలో గల రైతు వేదిక వద్ద రైతు రుణమాఫీ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ మేనిఫెస్టో మెంబర్ చామల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీపై రైతుల హర్షం

కట్టంగూర్ : రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్షలోపు రుణాలు ఉన్న రైతులకు మాఫీ చేయడం పట్ల మండల రైతులు, కాంగ్రెస్ శ్రేణులు గురువారం మండల కేంద్రంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం రైతు వేదికలో రైతులు సీఎం వీడియో కాన్ఫరెన్స్‌ను వీక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పి.జ్ఞానప్రకాశ్‌రావు, ఏఓ శివరాంకుమార్, మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు, నాయకులు ఉన్నారు.

ఘనంగా రైతు రుణమాఫీ సంబరాలు

చండూరు : మండల కేంద్రంలోని బంగారిగడ్డ రైతు వేదికలో గురువారం రైతు రుణమాఫీ సంబరాలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో మండల ఏఓ రేవతి, ఏఈఓలు, ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్లు, రైతు సేవ సహకార సంఘం పాలకవర్గ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

గట్టుప్పల్‌లో..

గట్టుప్పల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు దండు యాదగిరిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు నామని జగన్నాథం, పట్టణ అధ్యక్షుడు సామల యాదయ్య, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బీమగాని మల్లేశం, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కోమటిరెడ్డికి కృతజ్ఞతలు

నల్లగొండ టౌన్ : కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ అమలు చేసినందుకు గాను గురువారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, నల్లగొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రమేష్, గొల్లగూడ పీఏసీఎస్ చైర్మన్ నాగరత్నం రాజు మర్యాద పూర్వకంగా కలిసి బోకే అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం

కేతేపల్లి : రైతులకు రూ.లక్ష రుణమాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం మండల కేంద్రంలో రైతులు, కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో రైతులు, కాంగ్రెస్ నాయకులు జటంగి వెంకటనర్సయ్యయాదవ్, ఎండీ.యూసుఫ్‌జానీ, అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి, కోట పుల్లయ్య, అలుగుబెల్లి జగన్మోహన్‌రెడ్డి, సాల్మన్, తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రూ.లక్ష రుణమాఫీ చేసినందుకు గాను గురువారం మండల కేంద్రంలో రైతులు, కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఊషయ్య, దూదిమెట్ల సత్తయ్య, బండా సాగర్‌రెడ్డి, జెరిపోతుల భరత్, సట్టు సత్తయ్య, పాశం శ్రీనివాస్‌రెడ్డి, సైదులు, దూదిమెట్ల స్రవంతి, బింగి కొండయ్య, మల్లేశం, అచ్చాల ఉన్నారు.

కనగల్ : రైతులకు రూ.లక్ష రుణమాఫీ కావడంతో మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని జియడవల్లిలో గురువారం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఫ్లెక్సీలకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

మర్రిగూడ : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రూ.లక్ష రుణమాఫీ చేసిన సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సమీపంలో గల రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాస నీలిమాచంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, పల్లె మల్లేష్, పగడాల లింగయ్య, ఈద రాములు, కుక్కడపు ముత్యాలు, ఎలిమినేటి సత్తిరెడ్డి పాల్గొన్నారు.

మర్రిగూడ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని పార్టీ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ అన్నారు. గురువారం రూ.లక్ష రుణమాఫీ చేసిన సందర్భంగా మండల కేంద్రంలోని రైతువేదిక వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఏఓ హేమలత, మాజీ జెడ్పీటీసీ మేతరి యాదయ్య, ఏఈఓలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నల్లగొండ రూరల్ : కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల రుణమాఫీ చేయడంతో మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు, రైతులు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఫ్లెక్సీలకు గురువారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పెండెం రత్నమాల పాండు, పిల్లి గిరి, వెంకటరాంరెడ్డి, నర్సిరెడ్డి, రామలింగయ్య, నరేష్, పురుషోత్తం, ప్రవీణ్, అరుణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు పంటరుణమాఫీ పథకం ప్రారంభోత్సవం సందర్భంగా మండలకేంద్రంలో గురువారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పంట రుణమాఫీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. సంబరాలలో పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.



కనగల్ క్రాస్‌రోడ్డు వద్ద సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ కార్యకర్తలు



నార్కట్‌పల్లిలో పాలాభిషేకం చేస్తున్న రైతులు



మర్రిగూడలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



కట్టంగూర్ : రైతువేదికలో సీఎం వీడియో కాన్ఫరెన్స్ వీక్షిస్తున్న రైతులు

సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వీరేశం

చిట్యాల : మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో రూ.5లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే వేముల వీరేశం గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు అధిక నిధులు కేటాయిస్తానన్నారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు కందిమళ్ల శిశుపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి, నాయకులు పొట్లపల్లి సురేష్, నూతి వెంకటేష్, నూతి తిరుమలేష్, ఈరటి మహేష్, మైల మల్లేష్ పాల్గొన్నారు.

డ్రెయినేజీల నిర్మాణం చేపట్టాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్ : పట్టణంలోని 11వవార్డు అర్బన్‌కాలనీలో డ్రెయినేజీలు లేకపోవడంతో మురుగునీరు రోడ్లపై చేరి దోమలు వ్యాప్తి చెందుతున్నాయని, వెంటనే డ్రెయినేజీలు నిర్మించాలని గురువారం వార్డులో నిర్వహించిన ప్రజావాణిలో ప్రత్యేక అధికారి జ్యోతికి సీపీఎం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాలనీలో సీసీరోడ్లు, డ్రెయినేజీలు లేకపోవడంతో ఇళ్ల నుంచి వచ్చే నీరంతా రోడ్లపై పారుతుందని, దీంతో దోమల ఉధృతి పెరిగి అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు. కార్యక్రమంలో దండంపల్లి సరోజ, దండంపల్లి సత్తయ్య, పనస చంద్రయ్య, మారయ్య, పల్లె నగేష్, కె.అంజయ్య, సంతోష్‌కుమార్, పద్మ, వెంకట్‌రెడ్డి, సామేల్, భిక్షమయ్య, జగన్, శంకరయ్య పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ముందంజ



కట్టంగూర్ : సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్



కనగల్ : ఉపాధ్యాయులకు సభ్యత్వాలు అందజేస్తున్న నారాయణరెడ్డి

• మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్

కట్టంగూర్ : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఆర్‌టీయూ సంఘం ముందంజలో ఉంటుందని మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో 2024–25 సంవత్సరం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎంతో కాలంగా ఆగిపోయిన ప్రమోషన్లు, బదిలీలను ప్రభుత్వాన్ని ఒప్పించి విజయవంతంగా 20వేలకు పైగా పదోన్నతులు ఇప్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు ఓరుగంటి శ్రీనివాస్, మండల అధ్యక్ష కార్యదర్శులు నిమ్మనగోటి వెంకటరమణ, గోపి, రాష్ట్ర బాధ్యులు అంజయ్య, మిట్ట శ్రీనివాసరెడ్డి, రాధాకిషన్, శ్రీనివాస్, వెంకయ్య, ధనంజయ ఉన్నారు.

పీఆర్‌టీయూ బలోపేతానికి కృషిచేయాలి

చిట్యాల : ఉపాధ్యాయులు పీఆర్‌టీయూ టీఎస్ బలోపేతానికి ఐక్యంగా కృషిచేయాలని మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ అన్నారు. గురువారం పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్‌లో సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్ఎం కోసనం కరుణాకర్‌రెడ్డి, సంఘం మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి శ్రీనువాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోలి స్లీవమ్మ, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి జానారెడ్డి, బసిరెడ్డి రవీందర్‌రెడ్డి, అంబటి సత్తయ్య, సుధాకర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, కిరణ్‌కుమార్, అశోక్‌రెడ్డి, కృష్ణ, సైదులు, నాగరాజు, శ్రీనివాస్, శ్రీధర్ పాల్గొన్నారు.

పీఆర్టీయూతోనే సమస్యలు పరిష్కారం

కనగల్ : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఆర్‌టీయూ టీఎస్ సంఘం ముందుంటుందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాలం నారాయణరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చిన్నమాదారం ఉన్నత పాఠశాలలో సంఘం సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఏమిరెడ్డి సైదిరెడ్డి, పాఠశాల గెజిటెడ్ హెచ్ఎం వి.పద్మ, ఎజాజ్, రమేష్‌రెడ్డి, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, మధుసూదన్, వాసు, స్వర్ణలత, విజయశ్రీ, నరేందర్‌రెడ్డి, హిందురాణి, సరిత, ఉమామహేశ్వరి, మండల బాధ్యులు తిరందాసు సత్తయ్య, రఫత్‌అలీ, వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, అరవింద, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై నిరంతరం పోరాటం

నాంపల్లి : ఉపాధ్యాయుల సమస్యలపై పీఆర్‌టీయూ టీఎస్ నిరంతరం పోరాడుతుందని ఆ సంఘం అసోషియేట్ రాష్ట్ర అధ్యక్షుడు నక్క యుగేంధర్ అన్నారు. గురువారం మండలంలోని పసునూర్ పాఠశాలలో సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు రఘువర్ధన్, కార్యదర్శి బాలాజీ, రాము, వీరయ్య, అరుణ్‌కుమార్, శ్రీధర్‌రెడ్డి, కిరణ్, శ్రీలత, యాదయ్య, వెంకటయ్య, సైదులు, తదితరులు ఉన్నారు.

గ్రూప్‌- 2 పరీక్షను వాయిదా వేయాలి



నిరసన తెలుపుతున్న డీవైఎఫ్ఐ నాయకులు

నల్లగొండ టౌన్ : డీఎస్సీ, గ్రూప్–2 ,3 పరీక్షలు వరుసగా ఉన్నందున గ్రూప్‌– 2 పరీక్షను వాయిదా వేసి డిసెంబర్ నెలలో నిర్వహించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంబంపాటి శంకర్ డిమాండ్ చేశారు. పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ గురువారం స్థానిక సుభాష్ విగ్రహం వద్ద డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రూప్–2, గ్రూప్–3 పోస్టులను పెంచాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలన్నారు. అన్ని పరీక్షలు ఒకేసారి ఉన్నందున నిరుద్యోగులు సక్రమంగా పరీక్షలకు సిద్ధంకాలేక తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ముసుగు రవీందర్, చందు, కావ్య, కిరణ్, రావణ్, జ్యోత్స్న, పావని, ప్రశాంతి, సుచరిత తదితరులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాల పంపిణీ

మర్రిగూడ : మండలంలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి తుప్పరి మహాలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందింది. మహాలక్ష్మి జయంతి సందర్భంగా గురువారం ఆమె తండ్రి తుప్పరి సత్తయ్య పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగయ్య, మంజుల, పల్లవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

శాలిగౌరారం : మండలంలోని మనిమద్దె ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు శాలిగౌరారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఉచితంగా నోటుబుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దాత ఎర్ర శంభులింగారెడ్డి, లయన్ క్లబ్ అధ్యక్షుడు డెంకెల సత్యనారాయణ, ప్రతినిధులు మారోజు వెంకటాచారి, వడ్లకొండ భిక్షం, రాజు, శ్రీనివాసులు హెచ్ఎం ముషం శ్రీనివాస్, సోమనర్సయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

ప్లాట్లకు అధికారులు హద్దులు చూపించాలి

చండూరు(గట్టుపల్) : గతంలో ప్రభుత్వం పంపిణీ చేసిన ప్లాట్లకు హద్దులు చూపించాలని, అదేవిధంగా భూమి ఆక్రమణకు గురికాకుండా చర్యలు చేపట్టాలని పలువురు లబ్ధిదారులు అధికారులను కోరారు. గురువారం మండలంలోని తేరట్‌పల్లి గ్రామంలో ఓ రైతు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోవడంపై అధికారులు భూమిని సర్వే చేస్తుండగా లబ్ధిదారులు అక్కడికి చేరుకుని ఆందోళనకు దిగారు. 30ఏళ్ల క్రితం అధికారులు ప్లాట్లను పంపిణీ చేసి కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో ఇల్లు నిర్మించుకోలేకపోయామన్నారు. మా భూమి ఓ రైతు ఆక్రమణకు గురి చేస్తున్నాడని , ప్లాట్ల ప్రకారం హద్దులు చూపించాలని తహసీల్దార్‌ను కోరారు.

బలరాం మృతి తీరనిలోటు

చిట్యాల : మండలంలోని తాళ్లవెల్లెంల గ్రామానికి చెందిన ఉమ్మడి నల్లగొండ జిల్లా టీఎస్‌యూటీఎఫ్ మాజీ అధ్యక్షుడు నల్లబెల్లి బలరాం మృతి ఉపాధ్యాయులకు తీరనిలోటని సంఘం జిల్లా కార్యదర్శి కుకుడాల గోవర్ధన్ గురువారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. బలరాం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషిచేశారని తెలిపారు.

బాల కార్మికుడికి విముక్తి

మర్రిగూడ: మండల కేంద్రంలోని బైక్ సర్వీసింగ్ సెంటర్‌లో పనిచేస్తున్న బాల కార్మికుడికి దేవరకొండ ముస్కాన్ టీం సభ్యులు గురువారం విముక్తి కలిగించారు. బైక్ సర్వీసింగ్ సెంటర్ యజమానిపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్ఐ కె. రంగారెడ్డి తెలిపారు. బాలుడికి నల్లగొండలో కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు టీం సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో దేవరకొండ ముస్కాన్ టీం ఎస్ఐ వెంకటయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

రుణమాఫీ జీఓను సవరించాలని ధర్నా

నకిరేకల్ : రైతు రుణమాఫీ జీఓను ప్రభుత్వం సవరించి అందరికి ప్రయోజనం జరిగేలా చూడాలని కోరుతూ గురువారం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ జమురుద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం మహిళా కన్వీనర్ కందాల ప్రమీల, మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, నాయకులు ఆకుల భాస్కర్, యానాల కృష్ణారెడ్డి, బొడ్డుపల్లి లక్ష్మీనర్సయ్య, గింజల లక్ష్మి, గాదగోని అంజయ్య, పాలడుగు పరమేష్, ఉపేందర్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

నకిరేకల్ : పట్టణంలో మాదిగ ఉద్యోగుల సమైఖ్య (ఎంఈఎఫ్) నకిరేకల్ డివిజన్ నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. డివిజన్ గౌరవ అధ్యక్షుడిగా కందుల లాజరస్, అధ్యక్షుడిగా వంటల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా నకిరేకంటి గోపీనాథ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తాటిపాముల సైదులు, కోశాధికారిగా బొజ్జ శ్యాం, అదనపు జనరల్ సెక్రటరీగా పెరిక నర్సింహ, ఉపాధ్యక్షులుగా శ్రీపతి యాదగిరి, కృష్ణ, ప్రచార కార్యదర్శిగా చంద్రయ్య, సభ్యులుగా యాదగిరి, వెంకన్న ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలో సంఘం జిల్లా అధ్యక్షుడు మామిడి సైదులు, జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో వైభవంగా మహా పూర్ణాహుతి



పూర్ణాహుతి యజ్ఞంలో పాల్గొన్న భక్తులు

కట్టంగూర్ : మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో స్వామివారి వార్షిక ఏకాదశి మహాయజ్ఞ ముగింపు కార్యక్రమం గురువారం మహా పూర్ణాహుతితో వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ఏడాది పాటు సంకల్పించిన ఏకాదశి మహాయజ్ఞ కార్యక్రమం ఎలాంటి విఘ్నాలు లేకుండా నిర్విఘ్నంగా కొనసాగి తొలి ఏకాదశితో పూర్తైనట్లు ఆలయ పూజారి శ్రీరామడుగు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృతాలతో పాటు కుంకుమాభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మిట్టపల్లి శివశంకర్ స్వాతి, మీలా వేణుమాధవ్ పావని, ఇల్లెందుల రాంమూర్తి సంధ్య, గుండు వెంకన్న రూప, ఓరుగంటి హరిబాబు, కోమటి భాస్కర్, ఓరుగంటి రమేష్, రెడ్డిపల్లి మనోహర్, సైదులు, మల్లిఖార్జున్, వెంకన్న, అరుణ్, శివ, ఇల్లెందుల వాసవి, పద్మ, జ్యోతి, విజయమ్మ తదితరులు ఉన్నారు.

ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



మంత్రి కోమటిరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఆశావర్కర్లు, సీఐటీయూ నాయకులు

నల్లగొండ టౌన్ : సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం పట్టణంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఆశావర్కర్లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య మాట్లాడుతూ.. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. 19సంవత్సరాలుగా కనీస వేతనం లేక పనిభారంతో వారు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం రూ.18వేలు నిర్ణయించి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, రూ.50లక్షల బీమా సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో బీమగాని గణేష్, సైదాచారి, పార్వతమ్మ, పూలమ్మ, రాజేశ్వరి, ధనమ్మ, నాగమ్మ, ఎల్లమ్మ, శైలజ, స్రవంతి, రేవతి, కనకదుర్గ, శారద, జ్యోతి, లక్ష్మి పాల్గొన్నారు.

ఆశాలకు పదోన్నతి కల్పించాలి

మునుగోడు : ఆశాకార్యకర్తలను ఏఎన్ఎం, జీఎన్ఎంలుగా పదోన్నతి కల్పించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య కోరారు. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశాకార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం యాదయ్య మాట్లాడారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఆశాకార్యకర్తలకు నెలకు రూ.18వేలు అందించాలన్నారు. ఆశ కార్యకర్తలకు పరీక్షలు నిర్వహించాలనే ప్రభుత్వ ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని క్యాంపు కార్యాలయంలోని సిబ్బందికి అందచేశారు. కార్యక్రమంలో ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, సీఐటీయూ మండల కన్వీనర్లు వరికుప్పల ముత్యాలు, జెర్రిపోతుల ధనుంజయ్యగౌడ్, ఆశా కార్యకర్తల సంఘం నాయకులు రమావత్ కవిత, జంపాల వసంత, నీల జ్యోతి, పద్మ, లలిత, పద్మ, యాదమ్మ, మమత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలు



జగదీష్‌రెడ్డి జన్మదిన కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నల్లగొండ టూటౌన్ : సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్, బండా నరేందర్‌రెడ్డి, కంచర్ల భూపాల్‌రెడ్డి, నల్లమోతు భాస్కర్‌రావు, చిరుమర్తి లింగయ్య, భగత్ పాల్గొన్నారు.

నల్లగొండ రూరల్ : మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం పట్టణంలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల సహాయకులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున, గోవర్ధన్‌యాదవ్, చల్లా కోటేష్, క్రాంతి, నర్సింహగౌడ్, అరవింద్, సత్యనారాయణ, లింగస్వామి, ఆంజనేయులు, వెంకన్న, శివకుమార్, పరమేష్ పాల్గొన్నారు.

మునుగోడు : మండల కేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఈద శరత్‌బాబు, గజ్జల బాలరాజుగౌడ్, మారగోని అంజయ్యగౌడ్, యడవల్లి సురేష్, కరుణాకర్, విజయ్, సాంబయ్య, సురేష్ పాల్గొన్నారు.